జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

RNI NO.APTEL/2010/36516

రంగారెడ్డి | గురువారం 4 జూన్ 2026 | సంపుటి : 14 | సంచిక : 276 | పేజీలు : 8 వెల : 1/-

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# జేబీఎస్ వద్ద ఆర్టీసీ బస్సు బీభత్సం



## ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు






**బోయిన్ పల్లి, జూన్ 03.(ప్రజా జ్యోతి):**
సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ సమీపంలో బుధవారం ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. అతివేగంగా జేబీఎస్ నుంచి బయటకు వస్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనంపైకి దూసుకెళ్లడంతో ప్రమాదం చోటుచేసుకుంది. విధులు ముగించుకుని జూబ్లీ బస్ స్టేషన్ నుంచి కార్ఖానా వైపు వెళుతున్న శివ అనే ద్విచక్ర వాహనదారుడు ఈ ప్రమాదంలో చిక్కుకున్నాడు. బస్సు అతని వాహనాన్ని ఢీకొనడంతో శివ బస్సు చక్రాల కింద ఇరుక్కుపోయాడు. అయితే ఘటనను గమనించిన మారేడుపల్లి ట్రాఫిక్ పోలీసులు, స్థానిక వాహనదారులు వెంటనే అప్రమత్తమై క్రేన్ సహాయంతో బస్సును పక్కకు జరిపి ద్విచక్ర వాహనాన్ని బయటకు తీశారు. అనంతరం శివను సురక్షితంగా రక్షించారు. ఈ ప్రమాదంలో శివ కాలికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆర్టీసీ బస్సు అతివేగంగా నడపడం వల్లే ప్రమాదంఈ జరిగిందని బాధితుడు శివ తెలిపాడు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# అకాల వర్షం.. వెంటనే స్పందించిన కౌన్సిలర్

- ఇళ్ల మధ్య నిలిచిన నీటి తొలగింపునకు జేసీబీతో చర్యలు





**చేవెళ్ల జూన్ 03(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు దేవుని ఎర్రవల్లిలో సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఇళ్ల మధ్య భారీగా నీరు చేరి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ వెంటనే స్పందించి జేసీబీ సాయంతో నిల్వ నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టారు. వర్షపు నీరు ఇళ్ల వద్ద నిలిచిపోవడంతో ప్రజలు ఆందోళన చెందగా, కౌన్సిలర్ స్వయంగా అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం జేసీబీ ద్వారా కాలువ మార్గాన్ని సరిచేసి నీరు సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. వార్డులో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యను తక్షణమే పరిష్కరించిన కౌన్సిలర్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ నీలం సునీల్ ముదిరాజ్‌కు ఘన వీడ్కోలు

## నూతన వ్యవసాయ అసిస్టెంట్లకు సన్మానం బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్ష




**మొయినాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి)**
మొయినాబాద్ మండల వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ నీలం సునీల్ ముదిరాజ్ బదిలీ అయిన సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనను శాలువా, మొక్కతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మండల వ్యవసాయ రంగ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. అదే కార్యక్రమంలో మొయినాబాద్ మండలానికి నూతనంగా వచ్చిన వ్యవసాయ అసిస్టెంట్లు శ్రీనివాసులు, దీనా లకు కూడా శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ వ్యవసాయ రంగ పురోగతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్స్యకారుల చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, వార్డు సభ్యులు బండి అనిల్ ముదిరాజ్, మాడి దినేష్ రెడ్డి, నాయకులు రెడ్డమోని యాదయ్య ముదిరాజ్, మాదాపురం విజయరాజ్, తలారి నరేష్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రెండో రోజు ఉత్కంఠ భరితంగా సెయిలింగ్ చాంపియన్‌షిప్



**హైదరాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి) :** మాన్‌సూన్ రెగట్టా జాతీయ ర్యాంకింగ్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ రెండో రోజు పోటీలు హుస్సేన్ సాగర్ లో ఉత్కంఠ భరితంగా సాగాయి. భారీ ఈదురు గాలుల మధ్య జరిగిన రేసుల్లో ఇంటర్నేషనల్ 420 మిక్స్‌డ్ క్లాస్‌లో చంద్రలేఖ తట్టారి-ధనుష్ జక్కుల జోడీ వరుసగా రెండు రేసుల్లో విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచింది. బద్రీనాథ్ నిరుడు-రిశ్వింత సుంచనకోట ద్వయం రెండో స్థానంలో కొనసాగుతోంది. 29ఇఆర్ విభాగంలో వినోద్ దండు-అరవింద్ మాలోత్ జోడీ మూడు రేసుల్లో రెండింటిని గెలిచి పట్టికలో ముందంజలో ఉంది. ఐఎల్‌సీఏ4 అండర్-18 బాలుర విభాగంలో ప్రీత్ సివాల్ తొలి స్థానంలో నిలవగా, బాలికల విభాగంలో కాత్యాయని కౌశిక్ ఆధిక్యాన్ని కొనసాగించింది. ఇదిలా ఉండగా, టాప్ సీడ్ సెయిలర్ దీక్షిత కొమరవెల్లి బోటు తిరగబడటంతో భుజానికి గాయమై టోర్నమెంట్ నుంచి తప్పుకుంది.

# జూన్ 12 వ తేదీన పిజెటిఎయు ఆవిర్భావ దినోత్సవం

**ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరాగాంధీని స్మరించుకోవాల్సిన ప్రత్యేకమైన రోజు**

**రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా ఆహ్వానించిన విశ్వ విద్యాలయం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఉత్సవాలు**

**పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**






**రాజేంద్రనగర్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** 1964 లో దేశం లోనే రెండవ వ్యవసాయ విశ్వవిద్యాలయం గా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జూన్ 12 వ తేదీన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో ఏర్పాటు అయింది. ప్రస్తుత వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిపాలనా భవనం తో పాటు ఇతర మౌలిక వసతుల సముదాయాన్ని ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ జూన్, 1966 లో ప్రారంభించి రైతాంగానికి అంకితం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రముఖ తెలంగాణా సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్ పేరు తో ఈ విశ్వ విద్యాలయం రైతాంగానికి సేవలు అందిస్తోంది. ఈ సందర్భంగా జూన్ 12 వ తేదీన నిర్వహించ తలపెట్టిన 62 వ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత హరిత విప్లవ సాధన లో ఇందిరా గాంధీ విశేష సేవలు అన్న అంశం పై జాతీయ సదస్సు ని నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ఆవిర్భావ దినోత్సవ ప్రసంగాన్ని ప్రముఖ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఇవ్వనున్నారు. అదే విధంగా ఎమ్ఎస్ స్వామినాథన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, ప్రముఖ వ్యవసాయ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ మధురా స్వామినాథన్ ఈ జాతీయ సదస్సు అంశం పై కీలకోపన్యాసం చేయనున్నారు. అలాగే ప్రముఖ పార్లమెంటేరియన్, విధాన విశ్లేషకులు ఉండవల్లి అరుణ్ కుమార్ ఈ కార్యక్రమం లో పాల్గొని విశిష్ట ప్రసంగం చేయనున్నారు.

**రాహుల్ గాంధీకి ఆహ్వానం**

ఈ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం, ఇతర మౌలిక వసతులని ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభించి 60 ఏళ్ళు అయిన సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సు కి ముఖ్య అతిధిగా రావాల్సింది గా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి ఆహ్వానం అందించినట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించవలసింది విశ్వవిద్యాలయం కోరింది. వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలని నిర్వహించనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు. 1966-84 మధ్య లో హరిత విప్లవాన్ని విజయవంతం గా అమలు చేసి దేశానికి ఆహార భద్రత ని అందించిన ఆనాటి ఇందిరా గాంధీ నాయకత్వాన్ని, ఆనాటి రైతు అనుకూల విధానాలని, వివిధ సంస్థలని స్మరించు కోవాల్సిన అవసరం ఉందని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. అందుకే ఈ 62 వ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ సదస్సు ని నిర్వహిస్తున్నట్లు అల్దాస్ జానయ్య వివరించారు.

# గ్రామ వార్డు సభలను విస్తృత స్థాయిలో నిర్వహించాలి.!

**సమస్యల పరిష్కారానికి గ్రామసభ ఓ వేదికగా నిలుస్తుంది.!**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**

**సర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని**

**వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో....**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షి...**

**పర్యావరణ వారోత్సవాలు నిర్వహించాలి...**

**అధికారులతో సమీక్ష.. ఆదేశాలు: జిల్లా కలెక్టర్**



**ఇబ్రహీంపట్నం జూన్ 3 ప్రజాజ్యోతి:** జిల్లాలో గ్రామ సభలు, వార్డు సభలను విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతోపాటు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు), ఎంపీడీఓలు, వ్యవసాయ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌర సరఫరాలు తదితర శాఖల అధికారులతో పర్యావరణ వారోత్సవాలు, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, గ్రామ సభలు -- వార్డు సభల నిర్వహణ, ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్), రైతు నమోదు, ఘన వ్యర్థాల నిర్వహణ, వర్షాకాల సన్నాహేలు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలోని వార్డులలో గ్రామ, వార్డు సభలను విస్తృత స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ప్రతి సభను సంబంధిత సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపడుతున్న కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించే వేదికగా గ్రామ సభలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక విస్తృత పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అధికారి చురుకుగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాల సవరణ, నవీకరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న మ్యాపింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభలు, వార్డు సభలలో మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలు అక్కడికక్కడే తమ వివరాలను నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ప్రతి సభలో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని, మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చేపడుతోందని, జిల్లాలోని ప్రతి రైతు వివరాలు నమోదు అయ్యేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా నమోదు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

**వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో....**

రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, బీమా, మార్కెటింగ్ అవకాశాలు నమోదు ఆధారంగానే అందుబాటులోకి వస్తాయని రైతులకు వివరించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు సన్నాహేలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు ప్రాంతాలు, చెరువులు, వాగులు, కాలువల పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో డ్రైనేజీల శుభ్రత, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు, గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి పారుదల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షి...**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షిస్తూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఐదు రోజులలోగా మిల్లులకు తరలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం తరలింపునకు అవసరమైన రవాణా వాహనాలను అందుబాటులో ఉంచి ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పర్యావరణ వారోత్సవాలు నిర్వహించాలి...**

పర్యావరణ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో మొక్కల నాటకం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి సంరక్షణ, పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజల భాగస్వామ్యంతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

**తడి-పొడి వ్యర్థాల నిర్వహణ...**

ఘన వ్యర్థాల నిర్వహణను గ్రామాలు, పట్టణాల్లో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెత్త వేరు చేసే విధానం, తడి-పొడి వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్ యూనిట్ల వినియోగం, స్వచ్ఛ గ్రామాలు -- స్వచ్ఛ పట్టణాల లక్ష్య సాధనపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.

**గ్రామ సభలలో ప్రజాభిప్రాయాలను తెలుసుకోవాలి.....**

గ్రామ సభలు, వార్డు సభలలో ప్రతి ఒక్కరినీ భగస్వామ్యం చేయాలని సూచిస్తూ, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అభివృద్ధి ప్రణాళికల్లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఈఆర్ఓలు, మండల వ్యవసాయ శాఖాధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ లో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) : సిద్దిపేట శాసనసభ్యులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మూసాపేట్ జనతా నగర్ లో ఘనంగా జరిగాయి. హరీష్ రావు వీరాభిమాని, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కిలారు శేషు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు, పేదల సంక్షేమం కోసం పరితపించే హరీష్ రావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రాంతీయ భేదం లేకుండా కేవలం అభిమానంతో కిలారు శేషు ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జిల్లా గోపాల్, గరిగె తుకారాం, ఇనుగంటి రాజు, చెరుకు సత్యనారాయణ, తూము మనోజ్, కృష్ణ, అర్జున్, సత్యనారాయణ, నరేశ్, అక్షయ్, గిరీష్, సిద్దార్థ్, శ్యామల, సూర్యకళ, సుకన్య, రమాదేవి, పద్మ,శోభ, లావణ్య, సుజాత , అనురాధ, సంధ్య, ఉమ , శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి అంబేద్కర్ రిటైల్ వెజిటేబుల్ మార్కెట్‌లో సీసీ కెమెరాల ప్రారంభం

**సీసీ కెమెరా ప్రారంభించిన ఏసిపి శంకర్ రాజ్**





**బోయిన్ పల్లి, జూన్ 03.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి అంబేద్కర్ వెజిటేబుల్ మార్కెట్‌లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా ఏసీపీ శంకర్ రాజు ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెజిటేబుల్ రిటైల్ మార్కెట్ చైర్మన్ సత్యనారాయణ, అధ్యక్షుడు మక్కాల అశోక్,వైస్ ప్రెసిడెంట్ మక్కల నర్సింగ్ రావు, తిరుమలగిరి సీఐ రామన్నయ్య, ఎస్సై మారుతి, ఏఐఎస్ రెడ్డి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రాజు మాట్లాడుతూ, మార్కెట్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు, భద్రతా అంశాలను దృష్టిలో ఉంచుకుని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా మార్కెట్‌లో జరిగే కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉండడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరిరక్షణకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు దండుగుల రమేష్, దండుగుల నర్సింగ్ రావు,పి. నర్సింగ్ రావు, నిమ్మకాయల నర్సింగరావు, నరసింహ, మణికంఠ, రాజు తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ వ్యాపారులు, స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై సీసీ కెమెరాల ఏర్పాటును స్వాగతించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**మహేంద్రహిల్స్‌లో స్థానికుల సమస్యలను వింటున్న తెలుకుంట అరుణ్‌జ్యోతి సతీష్ గుప్తా**





**బోయిన్ పల్లి, జూన్ 03.(ప్రజా జ్యోతి):** ఎస్సీబీ వార్డు-5 పరిధిలోని మహేంద్రహిల్స్, త్రిమూర్తి కాలనీలలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా వినతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన సామాజిక కార్యకర్త తెలుకుంట అరుణ్‌జ్యోతి సతీష్ గుప్తా స్థానికులతో సమావేశమై వారి సమస్యలను స్వీకరించారు. కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన తెలుకుంట అరుణ్‌జ్యోతి సతీష్ గుప్తా, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారానికి సహకరిస్తున్న ఎస్సీబీ ఇంజినీరింగ్ విభాగం అధికారి జిష్ణు, వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారి శశాంక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపిటిసి బల్వంత్ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**



**కొత్తూర్ జూన్ 03 (ప్రజా జ్యోతి)** మాజీ ఎంపిటిసి బల్వంత్ రెడ్డి అకాల మరణం పట్ల తీవ్ర ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వలో మంగళవారం ఉదయం బలవంత్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,వారికి మనోధైర్యం కల్పిస్తూ భగవంతుడు బలవంత్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఇన్ముల్ నార్వ సర్పంచ్ లలితగోపాల్ నాయక్,మాజీ మండల్ అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి,మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గోపినాయక్ గ్రామస్థులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యలను మైనంపల్లి దృష్టికి తీసుకెళ్తామన్న లక్ష్మీకాంత్ రెడ్డి





**అల్వాల్, జూన్ 3: (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మల్కాజిగిరి కాంగ్రెస్ ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఆయన మల్కాజిగిరి నియోజకవర్గంలోని నాలుగు ఖాళీల ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించిన లక్ష్మీకాంత్ రెడ్డి, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రతి వర్షానికి చెరువు నీరు, వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పలువురు మహిళలు, వృద్ధులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికే కాలనీలు జలమయం అవుతున్నాయని వివరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న లక్ష్మీకాంత్ రెడ్డి, వాటిని వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వర్షాకాలానికి ముందే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య సమస్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా తీసుకుంటుందని చెప్పారు. స్థానికంగా ఉన్న సమస్యలన్నింటినీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసతీసుకెళ్లి, ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని వెల్లడించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం కోసం పని చేయడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, కాలనీల అభివృద్ధికి స్థానికుల సహకారం అవసరమని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధి చెందే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్యే ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా 190 డివిజన్ అధ్యక్షుడు లడ్డు రెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు భబిత, లావణ్య కృష్ణ, సుకన్య, నిర్మల, అలాగే వెంకటేష్ గౌడ్, నవీన్, రాజేందర్, రషీద్ ఖాన్, అక్రమ్ భాష, కాజా ఖాన్,రమేష్, రాము, బబ్లు, శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్, నిమ్మ అశోక్ రెడ్డి, గాయత్రి, లక్ష్మి, శివ తదితరులు పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

# పార్కులు, కుంటల సుందరికికరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి





**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్లలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

**బాబుల్ రెడ్డి నగర్ లో నర్సభాయ్ బాయ్ కుంటను, టీఎన్జీవిస్ కాలనీలో పార్కును పరిశీలన**




**రాజేంద్రనగర్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** పార్కులు, కుంటల సుందరికికరణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ పరిధిలోని మైలార్దేవుపల్లి డివిజన్ లోని బాబుల్ రెడ్డి నగర్ లో ఉన్న నర్స బాయ్ గుంటను, కాటేదాన్ డివిజన్ పరిధిలోని టీఎన్జీఎస్ కాలనీలో కొనసాగుతున్న పార్కు సుందరికికరణ పనులను బుధవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సభాయ్ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణ ప్రభుత్వం చెరువులను కుంటలను పార్కులను కాపాడేందుకు హైడ్రాను తీసుకువచ్చి గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో అనేక చెరువులను, పార్కులను కాపాడడం జరిగిందన్నారు. చెరువుల కుంటలను సుందరీకరణ చేసి సర్వాంగ సుందరంగా ప్రజల సౌకర్యార్థం తీర్చిదిద్దిందన్నారు. ప్రస్తుతం టీఎన్జీవోస్ కాలనీలో పార్కు సుందరికికరణ పనులు కొనసాగుతున్న పార్కు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. స్థానిక ప్రజలకు అహల్లాదకరమైన వాతావరణంలో కల్పించడం ధ్యేయంగా ఈ సుందరికి కరణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ దాస్ గౌడ్, నాయకులు ధనుంజయ్, సోమ శ్రీనివాస్, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, జగన్, ఓం ప్రకాష్, కిషోర్, ఎస్కే రెడ్డి, సోమ సందీప్, మల్లేష్, హనుమంతు, రాయుడు, శ్రీనివాస్, పవన్, బాబురావు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జలవాయు విహార్‌లో స్టార్మ్ వాటర్ పైప్ లైన్ పనులను పరిశీలన

**త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఆదేశం**



**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ లో పునర్నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ పైప్ లైన్ పనులను పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ ఆదేశానుసారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో, కాలనీ వాసులతో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పునర్నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ లైన్ పనులను నాణ్యతతో నిర్మించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన ఎమ్మెల్యే సహకారంతో తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే మా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను ఎమ్మెల్యే సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు,






**ఉప్పల్, జూన్ 3, ప్రజా జ్యోతి :** మాజీ మంత్రి ఉద్యమ యోధుడు, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజక వర్గంలోని చిల్కానగర్ చౌరస్తాలో ఉచిత వైద్య శిబిరం, డెంటల్ క్యాంప్ మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్‌కు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించు కున్నారు. అలాగే బీఆర్ఎస్ యువజన నాయకులు, స్థానిక యువత కలిసి సుమారు 150 మంది రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటిచెప్పారు.

అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రక్తదానం చేసిన యువకులకు రక్తదాత గుర్తింపు కార్డులను అందజేశారు. హరీష్ రావు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్-మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పరస్పరం మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...


## ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నిలువు దోపిడి

**మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి** ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ బీజేపీ కార్యాలయంలో మాజీ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల అధిక ఫీజుల వసూళ్లపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి కుటుంబాలపై భారాన్ని మోపుతున్నాయని ఆరోపించారు. టీసీలు జారీ చేయడంలో విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. యూనిఫామ్‌లు, పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

## భారత ఈ-హైవేల అభివృద్ధికి నెట్రాడైన్-ఎన్‌హెచ్‌ఈవీ భాగస్వామ్యం




**హైదరాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల(ఈవీ) సుదూర రవాణాను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఏఐ ఆధారిత ఫ్లీట్ సేఫ్టీ టెక్నాలజీ సంస్థ 'నెట్రాడైన్-ఎన్‌హెచ్‌ఈవీ' వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ఎన్‌హెచ్‌ఈవీ ప్రోగ్రామ్ డైరెక్టర్ అభిజీత్ సిన్హా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెట్రాడైన్ ఈఎంఈఏ, ఏపాక్ బిజినెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దుర్గాదత్ నేదుంగడి తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ప్రకారం ఎన్‌హెచ్‌ఈవీ కారిడార్లలో నడిచే కమర్షియల్ ఈవీలలో నెట్రాడైన్ ఏఐ సొల్యూషన్లు అమలు చేయనున్నట్లు చెప్పారు. దీంతో వాహనాల రియల్‌టైమ్ ట్రాకింగ్, డ్రైవర్ ప్రవర్తన విశ్లేషణ, ప్రమాదాలను ముందుగానే గుర్తించడం, వాహన నిర్వహణ పర్యవేక్షణ వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

## మియాపూర్ సర్కిల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్



**శేరిలింగంపల్లి, జూన్ 03 (ప్రజాజ్యోతి):** జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ ఈరోజు మియాపూర్ సర్కిల్ పరిధిలోని పెద్ద కుడి చెరువు, పటేల్ చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జాతీయ రహదారి వెంబడి, మియాపూర్ సర్కిల్‌లోని వివిధ కాలనీలలో వర్షపు నీరు నిలిచిపోతున్న ప్రాంతాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ... డ్రైనేజీ మెరుగుదల పనులను వేగవంతం చేయాలని, నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. చెరువుల అభివృద్ధి పనులను నాణ్యతతో,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వెంట ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి నూతన ఎంపీడీవోకు సన్మానం



**తలకొండపల్లి జూన్03 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల నూతన ఎంపీడీవో సీతారామమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామస్థులు బుధవారం మండల పరిషత్ లోని ఎంపీడీవో ఛాంబర్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,ఏ సమస్య ఉన్నా సంప్రదించవచ్చని ఎంపీడీవో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి,సింగల్ విండో డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ అంజయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ అజీజ్,నాయకులు ప్రొద్దుటూరు అశోక్ తదితరులున్నారు.

# నిరంతర పర్యవేక్షణలో చిలికానగర్ డివిజన్ అభివృద్ధి

## మాజీ కార్పొరేటర్ బన్నాల గీత





**ఉప్పల్, జూన్ 3, ప్రజా జ్యోతి :** చిల్కానగర్ డివిజన్లోని హనుమాన్ ఆలయం పక్కన వీధిలో సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నూతన సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ని ఒక ప్రణాళిక బద్ధంగా మొదటగా నూతన శివరేజ్ పైప్ లైన్ లను ,వాటర్ పైప్లైన్లను నిర్మాణం పనులను పూర్తి చేసుకున్న అనంతరం ఈరోజు సిసి రోడ్డు పనులను కూడా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని కాంట్రాక్టర్ కూడా నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండలరెడ్డి ,జల్దీ మోహన్, రవీందర్ గౌడ్, శ్రీశైలం,మాస శేఖర్, మహమ్మద్, సుందర్,జిల్లాల ప్రవీణ్, నవీన్ గౌడ్, బస్తివాసులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉషముళ్లపూడి ప్రధాన రహదారిపై వరద నీటి సమస్యకు పరిష్కారం

## ట్రాఫిక్ కష్టాలు త్వరలోనే తీరుతాయి: మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్లపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు మహంకాళి నగర్ పెట్రోల్ బంక్ సమీపంలో మ్యాన్‌హోల్స్ నుంచి వరద నీరు పొంగిపొర్లి రోడ్డుపై ప్రవహించడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సమస్యను స్వయంగా పరిశీలించి పరిష్కార చర్యలను వేగవంతం చేశారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు జలమండలి ఉన్నతాధికారులతో కలిసి ఘటనాస్థలాన్ని సందర్శించిన వెంకటేష్ గౌడ్, పరిస్థితిని సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లమ్మ చెరువు ప్రాంతంలో జరుగుతున్న నీటి పారుదల, రోడ్డు విస్తరణ పనుల కారణంగా డ్రైనేజీ పైప్‌లైన్ దెబ్బతినడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని తెలిపారు. గత వారం రోజులుగా సమస్యను గుర్తించి పలుమార్లు ప్రాంతాన్ని సందర్శించామని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులతో సమన్వయం చేస్తూ నివారణ చర్యలు చేపట్టామని చెప్పారు. సమస్య పరిష్కారానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ సహకారంతో జలమండలి అధికారులతో ప్రత్యేకంగా చర్చించి మరమ్మత్తు పనులు వేగంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం కూడా అధికారులతో కలిసి అక్కడే ఉండి, ఎల్లమ్మ చెరువు వద్ద నీటి పారుదల పైప్‌లైన్ నిర్మాణ పనుల కోసం గతంలో తవ్విన గుంతలో నిల్వైన నీటిని మోటార్ల సహాయంతో తొలగించి సమస్యను అదుపులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీంతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీటి సమస్యకు తాత్కాలికంగా ఉపశమనం లభించిందన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, వాటర్ పైప్‌లైన్ నిర్మాణం, డ్రైనేజీ పనులు, రోడ్డు విస్తరణ వంటి భారీ అభివృద్ధి కార్యక్రమాలు ఒకేసారి జరుగుతున్నందున అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు కనీస ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఉషముళ్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు, ఎల్లమ్మబండ మీదుగా సాగుతున్న 100 అడుగుల ప్రధాన రహదారి విస్తరణ పనులు భవిష్యత్తులో ప్రాంత ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా మారనున్నాయని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పనుల కారణంగా కొంత అసౌకర్యం ఎదురైనా ప్రజలు సహనంతో సహకరించాలని కోరారు. రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత ఎల్లమ్మబండ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, ప్రయాణం మరింత సాఫీగా సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జలమండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ, కూకట్‌పల్లి జోన్ జీఎం హరిశంకర్, డీజీఎం శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు. అలాగే నాయకులు పాండు గౌడ్, పోశెట్టి గౌడ్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మరెళ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, గుడ్ల శ్రీనివాస్, అంజయ్య యాదవ్, ఖలీమ్, మహేష్, రాజు తదితరులు హాజరయ్యారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లిలో భారీ చోరీ







**నగదు, బంగారం, వెండి ఆభరణాలు అపహరణ**

**చోరీకి గురైన ఇంట్లో క్లూ టీమ్స్ తో పోలీసులు తనిఖీలు**

**బోయిన్ పల్లి, జూన్ 03.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి భవానీనగర్‌లో భారీ చోరీ ఘటన చోటుచేసుకుంది. బాధితుడు పూస స్వామి (40), చేపల వ్యాపారి, తన కుటుంబ సభ్యులతో కలిసి వైద్య అవసరాల నిమిత్తం జూన్ 1న గజ్వేల్‌కు వెళ్లాడు. జూన్ 3వ తేదీ ఉదయం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి ప్రధాన తలుపు తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించాడు.ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువాలో భద్రపరిచిన రూ.4 లక్షల నగదు, 5.5 తులాల బంగారు ఆభరణాలు, 19 తులాల వెండి ఆభరణాలు గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు గుర్తించాడు.దొంగిలించబడిన వాటిలో ఒకటిన్నర తులాల బంగారు పూసల గొలుసు, ఒక తులం బంగారు గొలుసు, ఒక జత చెవిపోగులు, రెండు బంగారు బిస్కెట్లు కలిపి మొత్తం 5.5 తులాల బంగారం ఉన్నాయి. అలాగే 19 తులాల వెండి పట్టీలు కూడా చోరీకి గురయ్యాయి.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు నిందితులను గుర్తించేందుకు ఆధారాలు సేకరిస్తున్నారు.

# గ్రామాల్లో గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

**మండల ప్రత్యేక అధికారి మాధవరావు**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాధారాణి**

**కలెక్టర్ ఆదేశానుసారం అధికారులతో సమావేశం**

**ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామాల్లో గ్రామసభలు**



**యాచారం, జూన్ 03 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీలలో నిర్దేశిత అంశాలపై గ్రామసభలు సజావుగా పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. కలెక్టర్ ఆదేశానుసారం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆధ్వర్యంలో అధికారులతో సమావేశ నిర్వహించారు. ప్రజా పాలన పల్లె ప్రగతిలో భాగంగా ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభలు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో క్లస్టర్ల వారిగా జరుగుతాయని చెప్పారు. వర్షాకాలం సన్నద్ధత చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026, తాగునీరు ప్లాంటేషన్, గ్రౌండ్ వాటర్ జనరేషన్, పంట మార్పిడి పై చర్చ, ఓటరు జాబితాల సవరణపై చర్చ ఇతర అంశాలపై గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈనెల 4న అయ్యవారిగూడ, చింతపట్ల, గుణగల్, కురుమిద్ద, మేడిపల్లి, యాచారం, 6న గడ్డ మల్లయ్యగూడ, కొత్తపల్లి, మల్కీజుగూడ, నల్లవెల్లి, నానక్ నగర్, నందివనపర్తి 8న మాల్, మొండి గౌరెల్లి, తక్కల్లపల్లి, తక్కలపల్లితండ, తమ్మలోనిగూడ , తులే కుర్ద్, 10న చౌదర్పల్లి, ధర్మన్నగూడ, కేసీ తండా, మంతన్ గౌరెల్లి, నజిక్ సింగారం, తాడిపర్తి గ్రామాల్లో గ్రామసభలు జరగనున్నాయని చెప్పారు. సమావేశంలో ఎంపీ ఓ శ్రీలత, తహసిల్దార్ అయ్యప్ప, ఎంఏఓ రవినాథ్, ఏపీఓ లింగయ్య, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు ప్రభుత్వ భరోసా

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చన్వెల్లి, ఇక్కరెడ్డిగూడలో 8 ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం





**చేవెళ్ల, జూన్ 3(ప్రజా జ్యోతి):** ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల కలలను ఇందిరమ్మ ఇళ్ల పథకం సాకారం చేస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మండలం చన్వెల్లి, ఇక్కరెడ్డిగూడ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన 8 ఇందిరమ్మ ఇళ్లను బుధవారం ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చన్వెల్లి సర్పంచ్ గుండన్న గారి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్లు దావల్గారి గోపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు, మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మాజీ సర్పంచ్లు కేసారం శ్రీనివాస్, శంకర్, భీమయ్య, మండల కార్యదర్శి ఎర్రగోపాల్ యాదవ్, గిరిధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, లియాకత్, ఖదీర్, పాషా, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ ఎంపీడీవోగా హిమబిందు బాధ్యతలు



**అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెంచుతామని నూతన ఎంపీడీవో హామీ**

**మొయినాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండలానికి నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా హిమబిందు నియమితులయ్యారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమె మొయినాబాద్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం హిమబిందు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ పంచాయతీలు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పెండింగ్ పనులను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు మండల ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో మొయినాబాద్ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని హిమబిందు తెలిపారు. స్థానిక ప్రజలు ఆమె నియామకాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఈనెల 15 వరకు మూడో విడత దోస్త్ రిజిస్ట్రేషన్

**ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాలకు**

**కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాధిక**




**ఇబ్రహీంపట్నం జూన్ 3 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు మూడవ విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు ఈనెల 15వ తేదీ వరకు ఆన్లైన్లో చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. రాధిక తెలియజేశారు. ఇబ్రహీంపట్నం కళాశాలకు మొదటి ప్రాధాన్యత ( దోస్త్ కోడ్ 12038) వెబ్ ఆప్షన్ ఇవ్వాలని తెలిపారు. ఈ కళాశాలలో బి.ఎ., బీ.కాం.(కంప్యూటర్ అప్లికేషన్స్) , బీ.ఎస్సీ,( లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్స్, డైరీ మరియు క్రాప్ ప్రొడక్షన్) కోర్సులు ఉన్నాయని,ఈ సంవత్సరం కొత్తగా బీ.కాం.( ఫైనాన్స్) కోర్సును ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. దోస్త్ రెండవ విడతలో కళాశాలలో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్ లో సెల్ఫ్ రిపోర్ట్ ఈనెల 5 వ తేదీలోగా చేసుకోవాలని లేకుంటే సీటు పోతుందని తెలియజేశారు. ఉన్నత విద్యార్హతలు మరియు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో తప్పకుండా విద్యార్థులు చేరాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాల కొత్త భవనంలో తరగతులు ప్రారంభిస్తామని తెలిపారు.

# హరీష్ రావు జన్మదినం.. మొక్కలు నాటి వేడుకలు

**రావులపల్లిలో మొక్కలు నాటి అభిమానం చాటుకున్నా కేసారం నరేందర్**



**చేవెళ్ల, జూన్ 3(ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు, ముడిమ్యాల పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు. మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. అనంతరం హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హాస్టల్ కి పంపిస్తారని ఇంట్లో నుండి పారిపోయిన వ్యక్తి



**హైదరాబాద్ జూన్ 3 ( ప్రజా జ్యోతి ) :** హాస్టల్ కి పంపిస్తాం అని తల్లిదండ్రులు అన్నందుకు ఇంట్లో నుండి వెళ్ళిపోయిన వ్యక్తి వివరాల్లోకి వెళితే చిలకానగర్ న్యూ రామ్ కాలనీలో నివాసం ఉంటున్న మనీష్, రండి.మునిధర్, వయస్సు. 19 సం.లు చిన్నప్పటి నుండి మాటలు తడబడుతూ మాట్లాడుతున్నాడు అని తన తల్లి దండ్రులు అతనికి సరిగా మాటలు వస్తాయి అని హాస్టల్ కి పంపిస్తాం అని చెప్పినందుకు తేదీ.26.05.2026 నాడు ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్ళిపోయి తిరిగి రాలేదు.తన తల్లి దండ్రులు చుట్టూ ప్రక్కల వెతికినా అతని ఆచూకీ తెలియక పోవటం తో పోలీస్ స్టేషన్ నందు పిర్యాది చేయగా ఉప్పల్ పోలీస్ వారు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..ఫోటో లో ఉన్న వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే ఉప్పల్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి జూన్03 (ప్రజాజ్యోతి)** ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మాజీమంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని తలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.బుధవారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం పురస్కరించుకొని హైదరాబాదులోని ఆయన నివాసంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులతో కలిసి తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.హరీష్ రావు జన్మదినం పురస్కరించుకొని ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు.ఆయన ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువకులు తదితరులున్నారు.

# గ్రేటర్ జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వండి

**అక్రెడిటేషన్ తో సంబంధం లేకుండా ఇవ్వాలి**

**ముఖ్యమంత్రికి జీహెచ్ జే సొసైటీ సర్వసభ్య సమావేశం లో విజ్ఞప్తి**




**ఉప్పల్,జూన్ 03, ప్రజా జ్యోతి :** సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ ప్రకారం అన్ని కేటగిరీల్లోని జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం లేదా సభ్యులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. అక్రెడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలని, జర్నలిస్టుల్లో వివక్ష చూపొద్దని సమావేశం కోరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న అన్ని కేటగిరీల జర్నలిస్టులకు 200 చ. గ స్థలాన్ని ఫ్యూచర్ సిటీలో కేటాయించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సొసైటీలో సభ్యత్వం తీసుకున్న 1350 మంది గ్రేటర్ జర్నలిస్టులు 18 ఏళ్ళుగా ఇంటి జాగల కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, కనీసం ఈ ప్రభుత్వం అయినా ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇప్పటికే ఎంతోమంది జర్నలిస్టులు స్థలం పొందకుండానే చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని, మొన్న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ఎటువంటి నిర్ణయం లేదని, నిన్న జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ళస్థలాల మాటే లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును పక్కన పెట్టి ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

**మద్దతు ప్రకటించిన కోదండరాం**

సొసైటీ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అనివార్యకారణాల వల్ల హాజరుకాలేకపోయారు. దీంతో ఆయన ఫోన్ ద్వారా తన సందేశాన్ని సమావేశానికి వినిపించారు. గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి తన మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రితో మాట్లాడి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమావేశానికి రావాల్సిన రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్ కూడా అత్యవసర పని వల్ల రాలేకపోయారు. ఆయన కూడా సొసైటీ సమావేశానికి మద్దతు తెలియజేశారు. అంతకు ముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నైశిదం సత్యనారాయణ మూర్తి, తెలంగాణ జనసమితి గ్రేటర్ బీసీ సెల్ అధ్యక్షుడు జశ్వంత్, సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ వేదాద్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాతాం

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**- ఆలయ అభివృద్ధికై పర్యటన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం**



**తలకొండపల్లి,జూన్03 (ప్రజాజ్యోతి)** దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను కేటాయించడం శుభపరిణామమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కోసం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో రూ.3 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.బుధవారం హైదరాబాద్లోని ఎమ్మెల్యే నివాసంలో పర్యాటక శాఖ డీఈ హనుమంత్ రెడ్డి,ఏఈ నితీష్ కుమార్,ఆర్కిటెక్ట్ ఆర్.సి.నాయుడు, గణేష్ రాజ్లతో పాటు ఆలయ పూజారులు,స్థానిక నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారులు రూ.3 కోట్ల నిధులతో అన్ని సౌకర్యాలతో కూడిన ఫంక్షన్ హాల్ నిర్మిస్తే అది తరతరాలకు గుర్తుండిపోయే ఆస్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యేకు సూచించారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఎలాంటి అవినీతి,అక్రమాలకు తావులేకుండా నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టి,సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అవసరమైతే అదనపు నిధుల కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి శర్మ,ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్,నాయకులు అశోక్ బాబు,మాజీ ఉపసర్పంచ్ అజీజ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో చలివేంద్ర వద్ద రాగి అంబలి పంపిణీ

**తలకొండపల్లి,జూన్03 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర బిజెపి సీనియర్ నాయకులు క్యాత్రమోని శ్రీనివాసులు ముదిరాజ్(రాగి అంబలి) బుధవారం పంపిణి జరిగింది.వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగ బిజెపి సీనియర్ నాయకులు క్యాత్రమోని శ్రీనివాసులు ముదిరాజ్ మాట్లాడుతూ...వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసుతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్బిఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింహా ముదిరాజ్, సభ్యులు,విజయ్ యాదవ్,రమేష్,అంజి,రవి, సదక్,తదితరులు పాల్గొన్నారు.




# సురంగల్ ప్రభుత్వ పాఠశాలకు కొత్త రంగులు లక్ష రూపాయల విరాళం అందించిన జైపాల్ రెడ్డి

**కౌన్సిలర్ శ్రీధర్ చొరవతో ముందుకొచ్చిన కాంగ్రెస్ నాయకుడు**


**ప్రభుత్వ బడులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలన్నదే లక్ష్యం**



**మొయినాబాద్, జూన్ 03 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు ఇంచార్జ్ యాలాల జైపాల్ రెడ్డి ముందుకొచ్చి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. పాతబడిన పాఠశాల భవనానికి నూతన రంగులు వేయించేందుకు ఈ విరాళాన్ని అందజేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. 14వ వార్డు కౌన్సిలర్ కర్రల శ్రీధర్ పాఠశాల పరిస్థితిని జైపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, భవనానికి రంగులు వేయించాల్సిన అవసరాన్ని వివరించారు. దీనికి వెంటనే స్పందించిన జైపాల్ రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించి అందజేశారు. విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన జైపాల్ రెడ్డికి పాఠశాల ప్రిన్సిపాల్ జహీర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కూడా ఈ సహాయాన్ని అభినందించారు. ప్రభుత్వ బడి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కర్రల శ్రీధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరుస్తున్నప్పటికీ సౌకర్యాల విషయంలో మరింత అభివృద్ధి అవసరమన్నారు. ప్రభుత్వ బడులు కూడా ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆకర్షణీయంగా ఉండాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌతమ్ రెడ్డి, ఎల్గని అశోక్ గౌడ్, యాలాల మాధవరెడ్డి, బొర్రా జగన్, షేర్ బాయ్ శ్రీకాంత్ రెడ్డి, దుర్గం నరేష్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందించిన తెలంగాణ ఉద్యమకారుడు బ్రహ్మప్ప గారి దామోదర్ రావు**



**కూకట్ పల్లి, జూన్ 03 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణలో ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో తెలంగాణ ఉద్యమకారుడు బ్రహ్మప్ప గారి దామోదర్ రావు కొంతమంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. కూకట్ పల్లి ఏడీఆర్ సెంటర్ వద్ద ప్రైవేట్ గా పని చేస్తూ గ్రూప్స్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న శ్రీలతకు బుధవారం నగదు పురస్కారణ అందజేసి ప్రోత్సహించారు. భవిష్యత్తులో చదువు విషయంలో ఎలాంటి అవసరం ఉన్న తనను సంప్రదించాలని ఆమెకు తెలిపారు. తప్పకుండా బంగారు భవిష్యత్తు ద్వారా బంగారు తెలంగాణను రూపుదిద్దుకోవడంలో యువతరందే కీలక పాత్ర ఉంటుందని ఆయన తెలిపారు. శ్రీలత భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు.

# గుట్కా దందా గుట్టురట్టు..!

**- చేవెళ్లలో భారీగా నిషేధిత పొగాకు ఉత్పత్తుల స్వాధీనం.. వ్యాపారి అరెస్టు**



**చేవెళ్ల జూన్ 03(ప్రజా జ్యోతి):** నిషేధిత గుట్కా, పాన్‌మసాలా ఉత్పత్తులను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఓ వ్యాపారిని చేవెళ్ల పోలీసులు అరెస్టు చేశారు. దుకాణంలో నిర్వహించిన తనిఖీల్లో భారీ మొత్తంలో నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల గ్రామ రోడ్డులోని బాలాజీ జనరల్ స్టోర్‌లో నిషేధిత గుట్కా, పాన్‌మసాలా ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ ఎ. సంతోష్‌రెడ్డి సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పెద్ద మొత్తంలో గుట్కా, పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తులు బయటపడ్డాయి. వాటి నిల్వ, విక్రయాలకు సంబంధించిన ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకపోవడంతో చేవెళ్లకు చెందిన గుజరాతి యెల్లప్ప (50)ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. దుకాణం నుంచి వివిధ బ్రాండ్లకు చెందిన వేలాది గుట్కా, పాన్‌మసాలా, పొగాకు సాచెట్లు, ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై క్రైమ్ నెం. 405/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన ఇన్‌స్పెక్టర్ ఎం. భూపాల్ శ్రీధర్, ఎస్ఐ ఎ. సంతోష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది ఆనంద్, వెంకటయ్యలను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఆర్థిక సంఘం చైర్మన్ గా సిరిసిల్ల రాజయ్య నియామకం



**తలకొండపల్లి జూన్03 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ గా వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను ప్రభుత్వం నియమించింది.ఆర్థిక సంఘం సభ్యులుగా సూర్యాపేట జిల్లాకు చెందిన సంకేపల్లి సుధీర్?రెడ్డి,రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎండీ అసిఫ్? అలీ,వికారాబాద్? జిల్లాకు చెందిన రంగరాజ్? లు నియమితులయ్యారు.వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు.ఈ మేరకు ఆర్థిక సంఘం సభ్యులు ఆసిఫ్ అలీ నాయకులతో కలిసి బుధవారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛాంబర్ లో నూతనంగా ఎన్నికైన ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్రమండలి సభ్యులు ఆనంద్,ఆంజనేయులు,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ తదితరులున్నారు.

# స్టే ఉన్న భూముల్లో చట్ట వ్యతిరేక పనులు చేయొద్దు





- ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సమావేశం
- సిఐ సత్యనారాయణకు ఫార్మా రైతుల వినతి
- పిఎస్ వద్ద ఫార్మా రైతుల బైఠాయింపు ఆందోళన
- నిరసనతో పిఎస్ ఆవరణలో ఉద్రిక్త పరిస్థితులు
- పనులు నిలిపి వేసే వరకు ఆందోళన కొనసాగిస్తాం
- పనులు అడ్డుకుంటున్నా మారని అధికారుల తీరు

**యాచారం, జూన్ 03 (ప్రజాజ్యోతి):** ఫార్మా బాధిత గ్రామాల్లో భూములు చదును చేసే పనులను రైతులు ఎంతగా అడ్డుకుంటున్నా మళ్లీ మళ్లీ అధికారులు అదే తీరుగా వ్యవహరించడం ఏమిటని, అధికారుల తీరు మాత్రం మారడం లేదని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, రైతులు ప్రశ్నిస్తున్నారు. బుధవారం ఫార్మా బాధిత గ్రామమైన మేడిపల్లిలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కవుల సరస్వతి ఆధ్వర్యంలో రైతులు, కూలీలతో సమావేశం నిర్వహించి అక్కడినుంచి హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ వరకు రైతులు, కూలీలు భారీగా పాదయాత్రతో వెళ్లి సిఐ సత్యనారాయణకు వినతి అందజేశారు. అనంతరం పిఎస్ ముందు బైఠాయించి నిరసన ఆందోళనకు దిగారు. స్టే ఉన్న భూములు భూములు ఎలా చదును చేస్తారని భీష్మించుకొని కూర్చున్నారు. నిరసన ఆందోళనతో కొంతసేపటి వరకు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్టే ఉన్న భూముల్లో పనులు వెంటనే నిలిపివేయాలని నినదించారు. కోర్టు స్టే ఉన్న ఫార్మా భూముల్లో భూములు చదును చేసే పనులు చేపట్టొద్దని ఫార్మా బాధిత రైతులు ఎంతగా గగ్గోలు పడుతున్నా రెవెన్యూ అధికారులు వెనక్కు తగ్గక పోవడం ఏమిటి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్డిఓ అనంతరెడ్డి కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ దాదాపు రెండు నెలలుగా గ్రామాల్లో రైతుల భూములను చదును చేయించడం చట్ట వ్యతిరేకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైపెచ్చు రైతుల పొలాల్లో విద్యుత్ తొలగించడంతోపాటు జెసిబిలు ట్రాక్టర్లతో భూములు చదును చేస్తున్నారని మండిపడ్డారు. విద్యుత్ తొలగింపుతో పంటలకి పశువులకి నీరు లేకపోగా వ్యవసాయం చేసుకోలేని దుస్థితి వచ్చిందన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం తీసుకున్న భూములపై బలవంతపు చర్యలు చేపట్టవద్దన్నారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ నష్టపరిహారం, పునరావాస చర్యలు చేపట్టకుండానే అక్రమంగా భూముల్లో చొరబడి చదును చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టే ఉన్న భూముల్లో పనులు వెంటనే నిలిపివేయాలని నినదించారు. కోర్టును ధిక్కరించి జీవించే హక్కును కాలరాస్తున్న ఆర్డీవో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు రైతులను కూలీలను అదుపులోకి తీసుకొని శాంతింప చేశారు. న్యాయం జరిగే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని కరాకండిగా చెప్పారు.

## డంపింగ్ యార్డ్ హటావో జెపి దర్గాకు బచావో

సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జేఏసీ నేతల పిలుపు..



**కొత్తూర్ జూన్ 03 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోనే పేరుగాంచిన హజరత్ జహంగీర్ పీర్ (జేపీ) దర్గా అందరికీ ఆరాధ్య దైవంగా వెలుగొందుతోంది. కులమతాలకతీతంగా వేలాదిమంది భక్తులు దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. రాష్ట్ర,దేశస్థాయి రాజకీయనాయకులకు సైతం కోరిన కోర్కెలు తీర్చే దైవంగా వెలుగొందుతోంది.సిద్ధాపూర్ రెవెన్యూ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రాష్ట్రస్థాయికి తీసుకెళ్తామని సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జేఏసీ నేతలు అన్నారు.గత ప్రభుత్వంలో రైతుల వద్ద భూములు తీసుకొని ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తాం అని ఇందుకోసం సిద్దాపూర్ రెవెన్యూ పరిధిలో 340 ఎకరాల అసైన్ భూమి సేకరించి టీజీఐఐసీకి అప్పజెప్పి జనరల్ కేటగిరీలో పెట్టారు.అయితే ఇక్కడ ప్రసిద్ధిగాంచిన జేపీ దర్గా రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,మహారాష్ట్ర తదితర రాష్ట్రాలనుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.కాబట్టి ఇక్కడ సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ రానీయకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జేఏసీ నేతలు కోరారు.పరిశ్రమలు వస్తే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని భావించిన స్థానిక రైతులు యువతకు ఇప్పుడు అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలం కేటాయించడం సరికాదన్నారు. డంపింగ్ యార్డ్ కేటాయిస్తున్నారన్న వార్తతో స్థానికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు విషపూరితమవటం అవడంతో పాటు చర్మవ్యాధులు ఏర్పడతాయని ఇక్కడ స్థానికులు వాపోతున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత పొలాలు నాశనమై పశువులు ఆరోగ్యం దెబ్బతిని మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రాంత పరిసర గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉపాధి నిచ్చే పరిశ్రమలు కావాలని కాలుష్యం పంచే డంపింగ్ యార్డ్ మాకొద్దని ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు పునాది

## సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్



**శేరిలింగంపల్లి,జూన్ 03 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో బుధ వారం రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని సబ్ ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేక బ్రీఫింగ్, ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అధ్యక్షత వహించి, పోలీసింగ్‌లో ఎస్ఐల పాత్ర, ప్రజలతో సత్సంబంధాలు, సమర్థవంతమైన దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు.పల్లెటూరి మట్టిలో పుట్టి, ఎన్నో కష్టాలు పడుతూ,కుటుంబ త్యాగాలు, తల్లిదండ్రుల ఆశలు మోస్తూ ఎంతోమంది యువకులు ఎస్సై ఉద్యోగం సాధిస్తారు. ఆ ఉద్యోగం వెనుక ఎన్నో నిద్రలేని రాత్రులు, ఎన్నో అవమానాలు, ఎన్నో పోరాటాలు దాగి ఉంటాయి. కానీ కొందరు ఉద్యోగం వచ్చిన తర్వాత ఆ కష్టాలన్నీ, తమ మూలాలు, విలువలు మరిచిపోతున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను మరిచి అవినీతి మార్గాలను ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యం లో పోలీసు సైబరాబాద్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్స్ సిపి దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డా. ఎం.రమేష్ మాట్లాడుతూ... ఎస్ఐలు పోలీసు శాఖకు వెన్నెముక వంటివారని, ప్రజలకు మొదటగా స్పందించే ఫీల్డ్ స్థాయి అధికారులు వారేనని పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి,ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా పనిచేయాలని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. దర్యాప్తు విషయంలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని, కేసుల దర్యాప్తును నాణ్యతతో పూర్తి చేయాలని సీపీ సూచించారు. కమ్యూనల్ అంశాలపై అప్రమత్తత వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పూట పట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, ట్రాఫిక్ సమస్యలు, స్థానిక వివాదాలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సీపీ తెలిపారు.పెట్రోలింగ్ మొబైల్స్ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు భద్రతాభావం కల్పించాలని తెలిపారు. అలాగే ఉన్నతాధికారులతో సమన్వయం పెంపొందించుకుని కేసుల దర్యాప్తులో ఎదురయ్యే సమస్యలను చర్చిస్తూ మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.అదేవిధంగా పోలీసు శాఖలో క్రమశిక్షణ, వృత్తిపరమైన నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిరాధార ప్రచారాలు, పుకార్లు, బాధ్యతారహిత వ్యాఖ్యల ప్రభావాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని, అలాంటి చర్యలు వ్యక్తిగతంగా,శాఖాపరంగా ప్రతికూల ప్రభావం చూపుతాయని హెచ్చరించారు.కార్యాలయాల్లో ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని నెలకొల్పేందుకు పరస్పర గౌరవం, సహకారం, జట్టు భావనతో పనిచేయాలని సూచించారు.అవినీతికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. పోలీసు క్రమశిక్షణ, నైతిక ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. దర్యాప్తు విధానాలు, చట్టపరమైన ప్రక్రియలు, సాక్ష్యాల సేకరణ, కేసుల నిర్వహణకు సంబంధించిన పరిజ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకుని నాణ్యమైన దర్యాప్తు చేపట్టడం ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐలకు సూచించారు.శేరిలింగంపల్లి డీసీపీ సీ. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పోలీసు అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలపై పూర్తి అవగాహన, పట్టు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందిస్తూ ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందన కనబరచాలని తెలిపారు. విధి నిర్వహణలో నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ పోలీసు శాఖ పట్ల విధేయతతో పనిచేయాలని సూచించారు. శాఖ ప్రతిష్ఠను కాపాడటం ప్రతి పోలీసు బాధ్యత అని, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు పోలీసులను ఆశాకిరణంగా భావిస్తారని పేర్కొన్నారు.అందువల్ల ప్రజలతో వినయపూర్వకంగా, మర్యాదగా వ్యవహరిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోండి

- రైతులకు అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి సూచన



**చేవెళ్ల జూన్ 03(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి కోరారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలను ఫార్మర్ రిజిస్ట్రేషన్ పైలట్ ప్రాజెక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని తెలిపారు. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో బుధవారం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన వివిధ సమస్యలు, అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్ ద్వారా రైతుల భూముల వివరాలు నమోదు అవుతాయని, భూ విస్తీర్ణానికి అనుగుణంగా అవసరమైన ఎరువుల కొనుగోలుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల రైతులందరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులు విద్యుత్ సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత ఏఈని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై స్పందించిన తహసీల్దార్ కృష్ణయ్య.. వివిధ లాగిన్లలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా డబుల్, నాన్ లోకల్ ఓట్ల తొలగింపు కొనసాగుతోందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే హార్టికల్చర్, వ్యవసాయ శాఖలు, ఉపాధి హామీ పథకం కింద అందుబాటులో ఉన్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని శానిటేషన్ పనులు, డ్రైనేజీలు, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, డీపీవో సురేశ్ మోహన్, ఆర్డీవో పార్థసారథి రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో బన్సీలాల్, సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జంగారెడ్డి, వార్డు సభ్యులు రాఘవేందర్‌రెడ్డి, రజిత సత్తయ్య, మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాములు, శేరి రాజు తదితరులు పాల్గొన్నారు

## జూన్ 6లోగా ధాన్యం లక్ష్యాలు పూర్తి చేయాలి

- కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు నిరంతరం ధాన్యం తరలించాలి
- మిల్లర్లను అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ వెంకటాచారి




**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 3( ప్రజా జ్యోతి):** వరి ధాన్యం సేకరణ లక్ష్యాలను జూన్ 6లోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. వెంకటాచారి రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి మిల్లర్ కనీసం 2.20 లక్షల బస్తాలు స్వీకరించేలా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని 130 కొనుగోలు కేంద్రాల నుంచి నిరంతరం ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మిల్లుల వద్ద ఆలస్యం తగ్గించేందుకు హమాలీల సంఖ్య పెంచాలని, లారీ కాంట్రాక్టర్లు రవాణా సామర్థ్యాన్ని పెంచాలని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ధాన్యం నిల్వ కోసం అదనపు గోదాములు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల విభాగం జనరల్ మేనేజర్ అభిషేక్, డీజీఎం ఇర్ఫాన్, సూపరింటెండెంట్ ఇద్రీష్, పౌర సరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా సహకార అధికారి నాగార్జున, డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ వెంకట్ రామ్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ నర్సింలు, డీపీఎం కొమురయ్య, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త, శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# 10లక్షల నిధులతో పార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం





**బషీరాబాద్ మే 03ప్రజా జ్యోతి**

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కోత్లాపూర్ గ్రామంలో రూపాయలు 10లక్షల నిధులతో చేపట్టనున్న ఫార్మేషన్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ రవీందర్ ,కెమ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మా కొత్లాపూర్ గ్రామానికి 10 లక్షల పార్మేషన్ రోడ్డు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మా గ్రామం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా గ్రామానికి ఇంకా అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి దిశలో ఉంచుతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి విశాల్, మాజీ ఉపసర్పంచ్ లింగ నాయక్, వార్డ్ మెంబర్ కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ మారుతి ప్రేమ్ సింగ్ ,అంజిలప్ప గౌడ్, చావన్ గోపాల్, లక్ష్మణ్, వసంత్ రవి, ఎస్ గోపాల్ ,మాన్య నాయక్, జగన్ , దేవ్య శామప్ప, గోపాల్, ప్రేమ్ సింగ్ ,కిషన్, తార్యనాయక్, నరేష్ కిషన్ గోపాల్ మాణిక్యప్ప నర్సింలు, సునీల్ రాము నాయక్ హరిజన్ బసప్ప, దాస్య నాయక్ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మెరిసిన మోత్కుపల్లి పంచాయతీ

- డీడీయూపీఎస్వీపీ అవార్డులో మూడో స్థానం
- కేంద్రమంత్రి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్, సర్పంచ్




**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 3( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం మోత్కుపల్లి గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన "దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ (డి డి యు పి ఎస్ విపి)" అవార్డులో మూడో ర్యాంక్ సాధించి జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చింది. "పంచాయత్ విత్ గుడ్ గవర్నెన్స్" అనే విభాగంలో ఈ అవార్డు లభించడం గ్రామ పాలనలో పారదర్శకత, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలలో మోత్కుపల్లి పంచాయతీ సాధించిన విజయానికి నిదర్శనంగా నిలిచింది. న్యూఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర పంచాయతీరాజ్, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్), కేంద్ర సహాయ మంత్రి ఎస్.పి. సింగ్ బఘెల్ ఈ అవార్డును ప్రదానం చేశారు. వికారాబాద్ జిల్లా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ బైండ్ల అమృతమ్మ ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, అధికారులు సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేట్ బడులు వద్దు



**దోమ జూన్ 03 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో బుధవారం నాడు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగింది.స్థానిక సర్పంచ్ కొత్తపేట ఆనంద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులే ముద్దు ప్రైవేటు బడులు వద్దు అని ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రైవేటు బడులలో లేని వసతులు ప్రభుత్వ బడుల్లో కల్పించడం జరుగుతుందని,ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందించడం విద్యార్థుల యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడం క్రమశిక్షణతో మెలిగే విధంగా చూసుకోవడం నైతిక విలువలు నేర్పడం ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ప్రభుత్వం యొక్క సంకల్పం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్ మాట్లాడుతూ..స్థానిక సర్పంచ్ కోరిక మేరకు పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి సహకారంతో ప్రీ ప్రైమరీ స్కూలు దోమ మండలానికి విచ్చేసిన ఐదు పాఠశాలలో మోత్కూర్ గ్రామ పాఠశాల కు అనుమతులు ఇవ్వడం ఎంతో సంతోషదాయకం అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరుగతుందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎర్ర సారంగి,వార్డ్ మెంబర్ రంగంపల్లి చెన్నయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయం-అపజయాలను సమంగా స్వీకరించాలి

**- డాక్టర్ మెతుకు ఆనంద్**




**వికారాబాద్, జూన్ 3(ప్రజా జ్యోతి):** "విజయం వచ్చినప్పుడు అతిగా పొంగిపోకూడదు, అపజయం వచ్చినప్పుడు కృంగిపోకూడదు" అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ధారూర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన గట్టెపల్లి జట్టుకు ఆయన అభినందనలు తెలిపారు. అలాగే రన్నర్‌గా నిలిచిన ధారూర్ జట్టును కూడా ప్రశంసించారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోటీ భావన పెంపొందుతాయని అన్నారు. తదనంతరం గట్టెపల్లి, ధారూర్ జట్లకు కప్పులను అందజేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో స్థానిక క్రీడాభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివోఎల సమస్యలు త్వరలో పరిష్కారం..



**బషీరాబాద్ జూన్ 3 (ప్రజా జ్యోతి)** బషీరాబాద్ మండలం మండల సమైక్య భవనం ముందు వివో ఏలు 17 రోజులు ధర్నా కొనసాగించారు ఈ ధర్నాను ప్రభుత్వం స్పందించి ఐఎన్ టి యుసి స్టేట్ కమిటీ సభ్యులైన సంజీవరెడ్డి, నాగరాజ్ గౌడ్ వివోల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని ప్రభుత్వం తెలుపగా వీరు వికారాబాద్ జిల్లా జేఏసీ కమిటీ సభ్యులైన అధ్యక్షులు సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్, కార్యదర్శి పుల్లయ్య కోశాధికారి నర్సింలు గౌడ్ గారికి స్టేట్ కమిటీ సభ్యులు తెలుపగా బషీరాబాద్ వివోఏలు వారి ఉద్యమాన్ని బుధవారం రోజు విరమించుకొని జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి,ఏపీఎం పద్మారావు మా యొక్క సమస్యలను పరిష్కరించినందుకు మాధర్నాను విరమించుకుంటున్నామని వీరికి వినతిపత్రం అందజేయడం జరిగింద. జిల్లా కోశాధికారి నర్సింలు గౌడ్ బషీరాబాద్ మండల సమైక్య వివో ఏళ్లకు మన సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వివో ఏలు బుగ్గోజి వెంకటేష్ సాయిలు సూర్య రేణుక కవిత భాగ్యమ్మ చిత్ర మౌనిక విజ్జమ్మ
ఈశ్వరమ్మ జయమ్మ బీమప్ప తదితరులు పాల్గొన్నారు.

# విషాదయాత్రగా మారిన విహారయాత్ర

కోకట్ కాగ్న నదిలో మునిగిన ఇద్దరు
ఒకరు మృతి, మరొకరి ఆచూకీ కోసం గాలింపు

**యాలాల: మే 3 ప్రజా జ్యోతి**



యాలాల మండల పరిధిలోని కోకట్ కాగ్న నదిలో మునికి ఒకరు మృతి చెందగా మరొకరి ఆచూకీ కోసం వెతుకుతున్న సంఘటన మండలంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. వివరాల్లోకి వెళ్తే... బుధవారం అందాజా సాయంత్రం 6 గంటల సమయంలో కూకట్ వాగులో తాండూర్ కు సంబంధించినటువంటి మూడు ఫ్యామిలీ వ్యక్తులు సరదాగా కోకటి వాగు వద్దకు రాగా అందులో వ్యక్తులు 1.మోజుద్దీన్ తండ్రి కుతుబుద్దీన్ వయసు 28 సంవత్సరాలు ఆటో డ్రైవర్ ఓల్డ్ తాండూర్, 2. ఎండి రహమత్ తండ్రి అబ్దుల్ రషీద్ 26 ఇయర్స్ బస్తాపూర్ విలేజ్ కోహిర్ మండలం. అందులో మొయిజుద్దీన్ శవం దొరకగా రెహమత్ యొక్క ఆచూకీ లభించలేదు పోలీసులు మరియు ఫైర్ సర్వీస్ వారు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీళ్లు మున్నీరయ్యారు. ఆహ్లాదానికి పోతే విషాదం మిగిలింది అంటూ బంధువుల రోదనలు అక్కడి వారిని కలచివేశాయి.

# భూ తగాదాల్లో సెటిల్‌మెంట్లు చేసేవారికి "కౌన్సిలింగ్" ఇవ్వండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.**




భూతగాదాల కేసుల్లో మధ్యవర్తిత్వం వహిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లకు "కౌన్సిలింగ్" నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కెయూసి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ఏసిపి నర్సింహరావు, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికాలికారు. పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, స్టోర్, కేసు ప్రాపర్టీగదులు, స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, బాలమిత్ర పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులను పరిశీలిస్తూ, పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా వున్న రౌడీ షీటర్లు, అనుమానితులు ఎవరు, ప్రస్తుతం వాళ్ళు ఎలావున్నారు..ఏం చేస్తున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తగాదాల్లో తలదూర్చే రౌడీ షీటర్లతో పాటు బెదిరింపులకు పాల్పడే వారికి ప్రత్యేక "కౌన్సిలింగ్" ఇవ్వాలని, రౌడీ షీటర్లపట్ల సానుభూతి ధోరణి ప్రదర్శించవద్దని, యాక్టివ్‌గా వున్న రౌడీపై నజర్ పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ముఖ్యంగా స్థానికంగా వున్న సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేషన్ ఎస్.ఐలు అప్పగించిన సెక్టార్ పరిధిలో నేరాల నియంత్రించడంతో పాటు, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్.ఐలు నవీన్ కుమార్, కళ్యాణ్‌కుమర్, రాజమౌళి పాల్గోన్నారు.


# భారీ ఫ్లైఓవర్ కోసం సర్కార్ గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరో భారీ ఫ్లైఓవర్ నిర్మించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎల్‌బీ నగర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మార్గంలో.. ఇప్పటికే చాలా ఫ్లైఓవర్లు నిర్మించగా.. తాజాగా మరొకటి నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. ఈ 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.416 కోట్లను కూడా కేటాయించింది. త్వరలోనే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూసేకరణ పనులు చేపట్టేందుకు అధికారులు రెడీ అయ్యారు.విశ్వనగరంగా మారుతున్న హైదరాబాద్‌లో ట్రాఫిక్ తగ్గించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లను గుర్తించి.. అక్కడ భారీ ఫ్లైఓవర్లను నిర్మిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా నగరంలో మరో ఫ్లైఓవర్ నిర్మించనున్నారు. ఎల్‌బీ నగర్ జోన్‌లో రూ.416 కోట్లతో 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్ నగరంలోని తూర్పు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టీకేఆర్ కాలేజీ, గాయత్రీనగర్, మందమల్లమ్మ జంక్షన్ల మీదుగా నిర్మించనున్న ఈ ఫ్లైఓవర్ వల్ల ఎయిర్‌పోర్టు మార్గంలో ట్రాఫిక్ తగ్గనుంది.అంతేకాకుండా మీర్‌పేట్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం లభించనుండగా.. ఎల్‌బీ నగర్ నుంచి పాతబస్తీ వైపు ప్రయాణం కూడా మరింత సులభతరం కానుంది. త్వరలోనే భూసేకరణ, యుటిలిటీ షిఫ్టింగ్ పనులు ప్రారంభం కానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఎల్‌బీ నగర్ జోన్‌లో రూ.416 కోట్ల వ్యయంతో ఈ 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.టీకేఆర్ కాలేజీ జంక్షన్, గాయత్రీనగర్ జంక్షన్, మందమల్లమ్మ జంక్షన్‌ల మీదుగా ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేషన్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు కింద ఈ పనులను ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) టర్న్‌కీ విధానంలో కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ చేపట్టనుంది. ఎల్బీ నగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లే మార్గంలో ప్రస్తుతం ఈ 3 జంక్షన్ల వద్ద తీవ్రంగా ట్రాఫిక్ రద్దీ నెలకొంటోంది. మరీ ముఖ్యంగా గత 10 ఏళ్లలో మీర్‌పేట్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ వంటి ప్రాంతాల్లో జనాభా గణనీయంగా పెరగడంతో పాటు.. వాహనాల రాకపోకలు కూడా భారీగా పెరిగాయి. దీంతో ఈ ప్రాంతాల నుంచి నగరానికి వెళ్లే ప్రయాణికులతో నిత్యం ఆ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఈ 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయితే నగర తూర్పు భాగాన్ని విస్తరించిన దక్షిణ ప్రాంతాలతో అనుసంధానం చేయడంలో కీలక పాత్ర పోషించనుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. మీర్‌పేట్, బడంగ్‌పేట్, అల్మాస్‌గూడ ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయని చెబుతున్నాయి. అలాగే ఎల్‌బీ నగర్ జంక్షన్ నుంచి సంతోష్‌నగర్ మీదుగా పాతబస్తీ వైపు వెళ్లే ప్రయాణికులకు కూడా ప్రయాణ సమయం భారీగా తగ్గే అవకాశం ఉందని వెల్లడిస్తున్నాయి.మున్సిపల్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ఫ్లైఓవర్‌కు సంబంధించి.. త్వరలోనే భూసేకరణ, విద్యుత్ లైన్లు, నీటి పైపులు వంటి యుటిలిటీ షిఫ్టింగ్ పనులను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే నగర తూర్పు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# 'పెద్ది' రిలీజ్‌కు ముందే మెగా హంగామా..

## కూకట్‌పల్లిలో రామ్ చరణ్‌కి ఆలయం ఏర్పాటు



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు ముందే తెలుగు రాష్ట్రాల్లో అభిమానుల సందడి తారాస్థాయికి చేరుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, సినిమా విడుదలకు ముందు నుంచే మెగా అభిమానులు థియేటర్ల వద్ద పండుగ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతం మరోసారి అభిమానుల సందడికి కేంద్రబిందువుగా మారింది. టాలీవుడ్‌లో పెద్ద హీరోల సినిమాల విడుదల సందర్భంగా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సాధారణమే. అయితే ఈసారి అభిమానులు మరింత ప్రత్యేకంగా ఆలోచించి, 'పెద్ది' సినిమాలో కనిపించే రామ్ చరణ్ పాత్రను ప్రతిబింబించేలా భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అర్జున్ థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి అభిమానులు 'శ్రీ రామ్ చరణ్ ఆలయం' అనే పేరుతో ప్రత్యేక ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. గ్రామీణ నేపథ్యంలోని 'పెద్ది' పాత్రను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ విగ్రహం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. థియేటర్ వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఫోటోలు, వీడియోలు తీసుకుంటూ సందడి చేశారు.అంతేకాకుండా కొందరు అభిమానులు విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి, కర్పూర హారతులు ఇస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. డప్పులు, బ్యానర్లు, నినాదాలతో థియేటర్ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ వేడుకలకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతూ ట్రెండింగ్‌లో నిలిచాయి. 'ఆర్ఆర్ఆర్' వంటి గ్లోబల్ విజయానంతరం రామ్ చరణ్ నుంచి వస్తున్న పూర్తి స్థాయి రా అండ్ రస్టిక్ మాస్ ఎంటర్‌టైనర్ కావడంతో 'పెద్ది'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో చరణ్ కొత్త అవతారంలో కనిపించనున్నాడనే ప్రచారం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోలపై భారీ స్పందన కనిపిస్తుండగా, థియేటర్ల వద్ద అభిమానులు చేస్తున్న హంగామా చూస్తుంటే 'పెద్ది' విడుదల రోజు మెగా వేడుకలు మరింత భారీ స్థాయిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో అన్న ఆసక్తి ఇప్పుడు సినీ వర్గాల్లో నెలకొంది.



# కంగనా రనౌత్ 'భారత్ భాగ్య విధాత' ట్రైలర్ విడుదల!

ముంబై 26/11 ఉగ్రదాడుల నేపథ్యంలో, ప్రాణాలకు తెగించి పోరాడిన నిజమైన హీరోల కథతో బాలీవుడ్ నటి కంగనా రనౌత్ నటించిన తాజా చిత్రం 'భారత్ భాగ్య విధాత' (దీష్టుఱతీఫ్ దీష్ట్రష్టుస్త్రఋ ఎఱసఎష్టుఘ్ఘు --ఎష్ట్రవ ఖఱంవవఆ ఎవతీశీవం). ఈ సినిమా జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 2008లో ఉగ్రవాదులు ముంబైలోని కామా హాస్పిటల్‌పై దాడి చేసినప్పుడు, అక్కడ దాదాపు 400 మంది రోగులను, గర్భిణీలను, చిన్న పిల్లలను కాపాడటానికి ప్రాణాలను పణంగా పెట్టిన నర్సులు, వార్డ్ బాయ్స్ మరియు హాస్పిటల్ సిబ్బంది వీరోచిత పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. ఈ చిత్రంలో కంగనా రనౌత్ ఒక సాధారణ నర్సు పాత్రలో కనిపించబోతున్నారు. ఇంట్లోనూ, సమాజంలోనూ పెద్దగా గుర్తింపు లేని ఒక సాధారణ మహిళ, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎంతటి సాహసానికి ఒడిగట్టిందనేది ఈ ట్రైలర్‌లో ఎమోషనల్‌గా మరియు ఉత్కంఠభరితంగా చూపించారు. మనోజ్ తపారియా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్, కంగనా రనౌత్‌కు చెందిన మణికర్ణిక ఫిల్మ్స్ మరియు పరమహంస క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈ చిత్రంలో కంగనాతో పాటు గిరిజా ఓక్, స్మితా తాంబే, అమృతా నామ్‌దేవ్, ఈషా డే ముఖ్య పాత్రలు పోషించారు.

# మళ్లీ పెళ్లి పీటలెక్కనున్న ఆమిర్ ఖాన్..

## హాజరుకానున్న సల్మాన్, షారుఖ్!



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ మరోసారి కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్నారు. 61 ఏళ్ల ఆమిర్ తన భాగస్వామి, 47 ఏళ్ల గౌరీ స్ప్రాట్‌ను జులై 5న వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. ముంబైలోని ఆమిర్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ వేడుక చాలా సైలెంట్‌గా, ప్రైవేట్ రిజిస్టర్ మ్యారేజ్ రూపంలో జరగబోతుంది. తమ బంధాన్ని అధికారికం చేసుకోవాలని ఈ జంట ఇటీవలనే నిర్ణయించుకుందని, ఇరు కుటుంబాల మద్దతుతో ఇప్పటికే వివాహ ఏర్పాట్లు కూడా ప్రారంభమయ్యాయని వారి సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా కేవలం కుటుంబ సభ్యులు, కొద్దిమంది స్నేహితుల మధ్యే ఈ వేడుకను ముగించాలని వారు భావిస్తున్నారు. ఈ ప్రైవేట్ వివాహ వేడుకకు ఆమిర్ ఖాన్ మిత్రులైన బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్ కూడా హాజరయ్యే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల్లో గట్టిగా ప్రచారం నడుస్తుంది. గౌరీ స్ప్రాట్‌కు గత వివాహం ద్వారా క్విన్ అనే ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. ఆమె తాతగారైన ఫిలిప్ స్ప్రాట్ బ్రిటన్ సంతతికి చెందిన కమ్యూనిస్ట్ కాగా, ఆయన 1920లలో భారతదేశానికి వచ్చి ఇక్కడి స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్నారు. గత ఏడాది ముంబైలో జరిగిన తన ప్రీ-బర్త్‌డే వేడుకలో ఆమిర్ ఖాన్ మొదటిసారిగా గౌరీని మీడియాకు పరిచయం చేశారు. ఆమిర్ ఖాన్‌కు ఇది మూడో వివాహం కానుంది. ఆయనకు గతంలో రీనా దత్తాతో వివాహం జరగ్గా, వారికి జునైద్, ఇరా అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత ఆయన దర్శకురాలు కిరణ్ రావును వివాహం చేసుకోగా, వారికి ఆజాద్ అనే కుమారుడు జన్మించాడు. ఆమిర్, కిరణ్ రావు జంట 2021లో తమ విడాకులను ప్రకటించారు. ఇప్పుడు జులై 5న జరగబోయే రిజిస్టర్ మ్యారేజ్ మరియు చిన్న ఫ్యామిలీ గెట్-టుగెదర్ ద్వారా ఆమిర్, గౌరీ తమ వైవాహిక జీవితాన్ని ప్రారంభించనున్నారు.

# త్రిషకు మెగా కోడలి సర్‌ప్రైజ్ గిఫ్ట్.. అదేంటో తెలుసా?



హీరోయిన్ త్రిషకు మెగా ఫ్యామిలీ సర్‌ప్రైజ్ ఇచ్చింది. మెగా కోడలు, రామ్ చరణ్ సతీమణి ఉపాసన నుంచి ప్రత్యేక బహుమతిని అందుకుంది. అత్తమ్మాస్ కిచెన్ నుంచి స్పెషల్ సర్‌ప్రైజ్ గిఫ్ట్ పొందింది. అత్తమ్మాస్ కిచెన్ నుంచి త్రిషకు ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్ చేరింది. ఈ విషయాన్ని త్రిష సోషల్ మీడియాలో పంచుకుంది. థ్యాంక్ యూ ఉపాసన.. ది సమ్మర్ స్పెషల్ గిఫ్ట్.. అంటూ ఆనందం వ్యక్తం చేసింది. కాగా.. అత్తమ్మాస్ కిచెన్ పేరుతో ఉపాసన, చిరంజీవి సతీమణి సురేఖ ఈ వంటకాలు తయారు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచారు. ఇందులో కేసరి, పొంగల్, ఉప్మా, రసం లాంటి వంటకాలు ఉండనున్నాయి. అత్తమ్మాస్ కిచెన్‌లో పులిహోర వంటకం ఎక్కువగా ఫేమస్ అయింది. త్రిషకు పంపిన గిఫ్ట్ హ్యాంపర్‌లో రుచికరమైన ఆవకాయ పచ్చళ్లతో పాటు వివిధ రకాల పొడులు కూడా ఉన్నాయి. దీంతో త్రిష ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక త్రిష విషయానికొస్తే.. విజయ్ సీఎం అయ్యాక ఆమె పేరు మార్మోగిపోతోంది. ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే చర్చ నడుస్తోంది. త్వరలోనే త్రిష పెళ్లి చేసుకోనుందని రూమర్స్ కూడా వస్తున్నాయి. వాటన్నింటికీ త్రిష సైతం తనదైన శైలిలో కౌంటర్స్ ఇస్తూనే ఉంది. ఇటీవల నా కుక్కకు మాత్రమే వ్యక్తగత విషయాల్లో అనుమతి ఇస్తానని రూమర్స్‌ను ఉద్దేశించి పోస్ట్ చేసింది.

# 'కరుప్పు' బ్లాక్ బస్టర్..

## సీఎం విజయ్‌ను కలిసిన దర్శకుడు ఆర్‌జే బాలాజీ



'కరుప్పు' సినిమా బ్లాక్ బస్టర్ అందుకోవడంతో ఈ చిత్ర దర్శకుడు ఆర్‌జే బాలాజీ.. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నాడు. ఈ సందర్భంగా తన 'కరుప్పు' కథను మొదట విన్నందుకు సీఎం విజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయ్‌ను ముఖ్యమంత్రి హోదాలో కలవడం తనకు ఒక కలలా అనిపిస్తోందని, ఆయనలో ఇప్పటికీ అదే ప్రేమ, ఆప్యాయత, ప్రశాంతత కనిపిస్తున్నాయని బాలాజీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకుపోతుంది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో నటించారు. నిజానికి 'కరుప్పు' సినిమా కథను ఆర్‌జే బాలాజీ మొదట విజయ్ కోసమే సిద్ధం చేశారు. విజయ్ రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో రాకముందు, ఆయన చివరి చిత్రంగా దీనిని తెరకెక్కించాలని భావించి కథను కూడా వినిపించారు. అయితే, ఆ సమయంలో పలు సమీకరణాలు, రాజకీయ ప్రవేశం వంటి కారణాల వల్ల విజయ్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవాల్సి వచ్చింది. ఆయన ఈ సినిమా చేయనప్పటికీ, స్క్రిప్ట్ చర్చల సమయంలో విజయ్ అడిగిన ప్రశ్నలు, ఇచ్చిన సలహాలు కథను మరింత మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడ్డాయని బాలాజీ గతంలో వెల్లడించారు. అందుకే ఈ సినిమా ప్రారంభ క్రెడిట్స్‌లో విజయ్‌కు ధన్యవాదాలు కూడా తెలిపారు. విజయ్ నో చెప్పిన తర్వాతే ఈ స్క్రిప్ట్ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ద్వారా హీరో సూర్య వద్దకు వెళ్ళింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com